# నినాదం

నిఖార్సైన జర్నలిజం

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్

ఆదివారం, ఆగస్టు 16, 2026 పేజీలు : 8




## టీ.అమృతకుకు ప్రతిభావంతమైన సేవలకు ప్రశంసా పత్రం

### అందజేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (నినాదం):** 2025బి26 ఆర్థిక సంవత్సరం యందు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హైదర్ షాకోట్ ఆరోగ్య ఉపకేంద్రంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్(మహిళ)గా విధులు నిర్వహిస్తున్న టీ. అమృత ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉన్నతస్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి అధికారులు, సిబ్బంది ప్రతిభావంతమైన సేవల ద్వారా చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రశంసా పత్రాలను సమర్పించింది. 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా కార్యాలయ ప్రాంగణంలో జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,కాలే యాదయ్యలతో కలిసి జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు సిబ్బందికి ప్రతిభవంతమైన సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలను సమర్పించారు. అందులో భాగంగానే నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హైదర్శా కోట్ ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) టీ. అమృతకు మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్యలతో కలిసి ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.



## నాగారం ఏఐ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**కీసర, ఆగస్టు 15, (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ సాయిధరణి కాలనీలోని ఏ ఐ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దూపటి సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు వివిధ దేశభక్తి వేషధారణల్లో పాల్గొని సందడి చేశారు. ఈ గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దూపటి సురేష్ మాట్లాడుతూ, చిన్నారుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేడుకల అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

### స్వాతంత్ర్యం కోసం... ఎందరో మహానుభావులు తమ జీవితాలను పణంగా పెట్టారు



- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
- కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జెండాను ఎగురవేసి, గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మేడ్చల్ కలెక్టరేట్ ఆగస్టు 15 (నినాదం):** స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను పణంగా పెట్టారని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె. కేశవరావు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ యం.మను చౌదరి, ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్దించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా పాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును సందేశం ద్వారా వివరించారు.ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్, రాజారెడ్డిలను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో కీసర ఎంజిపిటిబిసి, -2లో



## విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన ఉపసర్పంచ్



**కొల్చారం ఆగస్టు 15(నినాదం):** క్రీడలు విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక దేహ దారుఢ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తుక్కాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ ఉపసర్పంచ్ ఆరే రవీందర్ క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం ఆయన కు పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులను ప్రోత్సహించడం వలన, భవిష్యత్తులో ఉన్నత స్థలాలను అధిరోహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతైనా ఆవశ్యకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, గ్రామ వార్డు మెంబర్లు , పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కీసర, ఆగస్టు 15, (నినాదం):** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ లోని పలు కాలనీలలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కౌకుట్ల జీవన్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు.



**చేవెళ్ల, ఆగస్టు 15 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని వార్డులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి వందనం చేశారు. సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటే కార్యక్రమాలు చేపట్టారు. చేవెళ్ల పట్టణంలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించగా, పలుచోట్ల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎల్బీ నగర్, ఆగస్ట్ 15,(నినాదం):** దేశభక్తి భావాన్ని చాటుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ సీఐ కె. సైదులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

### గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య




**మల్కాజిగిరి, ఆగస్టు 15(నినాదం):** భరతమాత స్వేచ్ఛ వాయువుల కోసం అలు పెరగని పోరాటం చేసి, తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆకాంక్షించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేరేడ్ మెట్ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ హెల్త్ సెంటర్ లలో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ డి ఎం హెచ్ ఓ నాగరాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి క్రమశిక్షణతో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వీట్స్, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ అడ్వైజర్ డాక్టర్ సుష్మ, ఆశ వర్కర్లు, సిబ్బంది, రాము, ఈశ్వర్, సూరజ్, బి రాము,మంగమ్మ, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ ఓం జెండా వద్ద ఉన్న సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 2026 ఆగస్టు 15న దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. "స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తిని వేడుకగా జరుపుకుందాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, బృంద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి భావాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని విద్యార్థులకు సందేశం అందించారు. స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ రాజమణి, డైరెక్టర్ టి. కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం పట్ల ప్రేమ, ఐక్యత, బాధ్యత, దేశభక్తి భావాలను పెంపొందించుకుంటూ మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. "జై హింద్! జై భారత్!" అనే నినాదాలతో ఉత్సాహభరితంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ముగిశాయి.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మొదటి పేజీ తరువాయి...**
శామీర్ పేట్ జెడ్ పిహెచ్ఎస్, ఉప్పల్ టిజిఎంఆర్, మేడిపల్లి జెడ్ పిహెచ్ఎస్, గిరిజన హాస్టల్, కుత్బుల్లాపూర్ ఎస్సీ వెల్ఫేర్ వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను అభినందించారు.

ప్రశంసా పత్రాల పంపిణీ:
ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, డిఇఓ రేణుక, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీతారాం, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఘనంగా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆమనగల్లు, ఆగస్టు 15 (నినాదం) :** అమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలంతో పాటు పలు గ్రామాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు,పలు పార్టీల నాయకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని పలువురు కొనియాడారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

### త్యాగధనుల.. ఆశయాలతో

## ముందుకు సాగుదాం



**జవహర్ నగర్ ఆగస్టు 15 (నినాదం):** దేశం కోసం తన ప్రాణాలని పణంగా పెట్టిన త్యాగధనుల ఆశయాలతో ముందుకు సాగుదామని ప్రతి ఒక్కరు మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ లోని కేఎన్ఆర్ కాలనీలో గల నోబెల్ స్కూల్ సమీపంలో సామాజిక నాయకుడు రాజేష్ ఆధ్వర్యంలో శనివారం 300 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ యువకులు సమాజంలోనూ స్ఫూర్తి నింపే కార్యక్రమాలను చేయడం అభినందనీయమని అన్నారు. జాతీయ జెండాతో రోడ్డుపై వెళ్తుంటే ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. విద్యార్థులు చిన్నప్పటినుంచి మంచి మార్గంలో పయనించాలని తెలిపారు. కొండల ముదిరాజ్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ చారి ,సంగీత రాజశేఖర్, పల్లపు రవి, భార్గవ్ రామ్, బాలరాజ్ పటేల్, ప్రసాద్, వెంకటేష్, నవీన్ గౌడ్ ,మహేష్ బాషా దిలీప్ జక్కులభాస్కర్ పటేల్ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అనెక్స్ గ్లాస్ కంపెనీలో

# జాతీయ జెండా ఆవిష్కరణ



**చేవెళ్ళ ఆగస్టు15( నినాదం):-**
చేవెళ్ల మండలంలోని అనెక్స్ గ్లాస్ కంపెనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి, కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ కాలనీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బాణాల ప్రవీణ్ కుమార్



**ఎల్బీనగర్, ఆగస్ట్ 15, (నినాదం):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని రాష్ట్ర బీజేపీ నాయకులు బాణాల ప్రవీణ్ కుమార్ అన్నారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్స్ కాలనీ, భగత్‌సింగ్ నగర్ చౌరస్తాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు జంగయ్య ముదిరాజ్, బసవగోని గిరి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్స్ కాలనీ సౌత్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలకు బాణాల ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు జంగయ్య, సిద్ధు ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుదర్శన్ గౌడ్, యువ నాయకులు శ్యామ్, ప్రేమ్, విజయ్, రాకేష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో... ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

### సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం : టి.శంకర్



**జవహర్ నగర్, ఆగస్టు 15 (నినాదం):**
జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉ న్న సిపిఐ స్థలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల హక్కుల సాధనకు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వి. వెంకటాచారి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏఐటియుసి మండల అధ్యక్షులు ఏ. ఎల్లయ్య, పార్టీ నాయకులు వి. రవి నాయక్, భాస్కరరావు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించిన ఏఎస్ఎఫ్ రెస్టారెంట్





**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 15 ( నినాదం) :** హైదరాబాద్‌లోని ఏ ఎస్ ఎఫ్ రెస్టారెంట్ జూబ్లీహిల్స్ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించింది. ప్రత్యేక దినోత్స వాన్ని పురస్కరించుకుని రెస్టారెంట్‌ను త్రివర్ణ పతాక రంగులతో అందంగా అ లంకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రత్యేక దుస్తుల్లో పాల్గొని జాతీయ స్ఫూ ర్తిని చాటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కస్టమర్లకు ప్రత్యేక వంట కాలను అందించి వేడుకలను మరింత ప్రత్యేకంగా నిర్వహించారు.

## పోలేపల్లి పాఠశాలకు

# కంప్యూటర్ బహూకరణ



**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామంలోని 3వ వార్డు సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారెడ్డి లక్ష్మీదేవి అంజన్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్‌ను బహూకరించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కంప్యూటర్‌ను అందించినట్లు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరమని, చిన్ననాటి నుంచే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్‌లో విద్యా, ఉద్యోగ రంగాల్లో మరింతగా రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని దారెడ్డి లక్ష్మీదేవి అంజన్‌రెడ్డి తెలిపారు. కంప్యూటర్‌ను బహూకరించిన వార్డు సభ్యురాలికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆమనగల్లులో 17న

# ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ పీఆర్వో ఎంఏ పాషా తెలిపారు. ఆమనగల్లు మండల పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు చికిత్స కోసం వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు ఫోన్ నెంబర్ వెంట తెచ్చుకోవాలని పీఆర్వో ఎంఏ పాషా తెలిపారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**తొగుట ఆగస్టు 15 (నినాదం):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చెరుకు విజయ్ రెడ్డి మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసర మైన సౌకర్యాలు కల్పించేందుకు మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, డైరెక్టర్లు చందా సత్తయ్య,సయ్యద్ అన్సర్, భైతి స్వామి,భక్కొల్ల నరసింహారెడ్డి, మెరుపుల బుచ్చయ్య, బెజుగామా శ్రీకాంత్,యెన్నం కొండల్ రెడ్డి,జీడిపల్లి స్వామి, పిట్ల శ్రావణి భిక్షపతి,రాజవ్వ రాములు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

### జాతిని ఉద్దేశించి ప్రసంగించిన బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్!



**రామచంద్రాపురం, ఆగస్టు 15 (నినాదం) :**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోనిరామచంద్రాపురం 268 వ డివిజన్ బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. ఈ వేడుకల్లో భాగంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎన్. నర్సింగ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, జాతిని ఉద్దేశించి ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఎన్. నర్సింగ్ గౌడ్ మాట్లా డుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరా డిన వీరుల త్యాగాలను స్మరించుకో వడమే కాకుండా, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.స్వాతంత్ర్య స్ఫూర్తి: "స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన త్యాగధనుల స్మరణ మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతుంది. నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువు వెనుక ఎంతో మంది గొప్ప నాయకుల రక్తతర్పణం ఉంది," అని నర్సింగ్ గౌడ్ గుర్తు చేశారు. దేశ ప్రగతిలో భాగస్వామ్యం: "దేశం కేవలం ప్రభుత్వం వల్లనే కాదు, ప్రతి పౌరుడి బాధ్యతాయుతమైన ప్రవర్తన వల్లనే అభివృద్ధి చెందుతుంది. సామాజిక బాధ్యతతో కూడిన దేశభక్తిని మనం అలవరచుకోవాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఐక్యతే మన బలం: "కులాలు, మతాలకతీతంగా దేశం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయడమే నిజమైన నివాళి. ప్రధాని మోదీ గారి సారథ్యంలో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది, ఈ ప్రయాణంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి," అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు నరేందర్ రెడ్డి, పద్మావతి, బసమ్మ, రవి యాదవ్, శ్రీశైలం, తోపా రాజు,మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేశారు. చివరగా, అందరూ దేశభక్తి నినాదాలతో కార్యాలయాన్ని హోరెత్తించారు.

## ఎంపీ మల్లు రవికి కాంగ్రెస్ నేతల స్వాగతం



**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):** అమనగల్ పట్టణంలో శనివారం నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎంపీ మల్లురవికి ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో ఆమనగలు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, డిసిసి కార్యదర్శి వసుప్పుల మానయ్య, రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం, మాజీ ఎంపీపీ ధనుంజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ నాయక్, కృష్ణ ,శ్రీను నాయక్, శ్రీధర్ ,రాగ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి), జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(నినాదం):** మంచాల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో 80వ స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఎం మండలం కార్యదర్శి రావుల జంగయ్య జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇర్విన్ పదో తరగతి టాపర్లకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ నగదు పురస్కారాలు

**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):** ఆమనగల్లు మండలం ఇర్విన్ పీఎం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో 550 మార్కులకు పైగా సాధించిన ఆరుగురు టాపర్ విద్యార్థులకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు



పగిడిమర్రి నరేష్ ప్రోత్సాహకంగా రూ. 5000 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన నరేష్, విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవనపల్లి కోటేష్, ఉప సర్పంచ్ గాదెమోని దళపతి, ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు పాల్గొన్నారు.

# బ్లూమ్ నెస్ట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామచంద్రపురం, ఆగస్టు 15 (నినాదం) :** ఈరోజు భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా... బీరంగూడ పరిధిలోని, సాయి కృపా కాలనీలో ఉన్న 'బ్లూమ్ నెస్ట్ ప్రైమరీ పాఠశాల' ఆధ్వర్యంలో, తిరుమల హాస్పిటల్ వైద్యుల సహకారంతో ఒక ప్రత్యేక ఉచిత మెగా హెల్త్ క్యాంప్ అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ మరియు చైర్మన్ విద్యా మీడియాతో మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే మనందరి బాధ్యత అని తెలిపారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని, పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రత్యేక దినం సందర్భంగా విద్యార్థుల్లో మరియు కుటుంబాలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో తిరుమల హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ తిరుమల్ రావు గారు, డాక్టర్ శర్మ గారు మరియు వారి వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు, సిబ్బందికి మరియు స్థానికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న పెడియాట్రిషియన్ డాక్టర్ శివ, అలాగే జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్, తిరుమల హాస్పిటల్ మేనేజర్ శర్మ మాట్లాడుతూ... "ఈ క్యాంప్‌లో ప్రత్యేకంగా పిల్లల ఎత్తు, బరువు, శారీరక ఎదుగుదల వంటి అంశాలను పరిశీలిస్తున్నాము. పిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తనిఖీ చేసి, వాటిని అధిగమించడానికి తల్లిదండ్రులకు తగిన గైడెన్స్ ఇస్తున్నాము. పిల్లల భవిష్యత్తుకు మంచి ఆరోగ్యం ఎంతో ముఖ్యం" అని తెలిపారు. ప్రస్తుత దైనందిన జీవితంలో పెద్దలలో షుగర్ (డయాబెటిస్), బీపీ (రక్తపోటు) వంటి సమస్యలు సర్వసాధారణమైపోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఈ క్యాంప్‌కు వచ్చిన తల్లిదండ్రులకు పరీక్షలు నిర్వహించి, ముందు జాగ్రత్తగా ఎలాంటి మందులు వాడాలో మరియు ఎలాంటి జీవనశైలి పాటించాలో సలహాలు ఇస్తున్నాము. ప్రజలకు ఎటువంటి వైద్య సహాయం కావాలన్నా తిరుమల హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుంది" అని వెల్లడించారు. పిల్లల కోసం: విద్యార్థుల ఎత్తు, బరువు తదితర శారీరక ప్రమాణాలను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశారు. పెద్దల కోసం (తల్లిదండ్రులు): షుగర్, బీపీ వంటి సాధారణ ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని పరీక్షలు నిర్వహించి తగిన మందులు మరియు వైద్య సలహాలు అందజేశారు. ఇప్పటివరకు దాదాపు 20 మందికి పైగా పిల్లలు, అంతే సంఖ్యలో తల్లిదండ్రులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న తిరుమల హాస్పిటల్ ఎల్లప్పుడూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి హెల్త్ క్యాంప్‌లను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుధా, పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు బ్లూమ్ నెస్ట్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను

# ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 15,(నినాదం):** దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ లో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమానికి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఎగరవేసి, నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్మరణను, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీ సలహాదారులు డాక్టర్ రాములు, వక్కలంక శ్రీనివాస్ రావు, జిగిని రామ మూర్తి, వన్నాడీ శ్రీనివాస్, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న

# మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ అమర్ రెడ్డి



**తొగుట, ఆగస్టు 15 (నినాదం ):** సిద్దిపేట జిల్లా కేంద్రం లో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మరింత పారదర్శకంగా సులభంగా రేషన్ సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. లింగంపేట సర్పంచ్ గొడుగు జయమ్మ నర్సింలు పాల్గొన్నారు.

### మండల వ్యాప్తంగా

## జెండా పండుగ



**కొల్చారం ఆగస్టు 15 ( నినాదం ):** కొల్చారం మండల వ్యాప్తంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ జెండాను ఎగరవేయగా, గ్రామపంచా యతీ వద్ద సర్పంచ్ దేవన్న గారి శేఖర్, వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ నాగూరి మనోహర్, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫీకున్నీసా, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో శ్వేతాకుమారి, త్రివర్ణ పథకాన్ని ఎగుర వేశారు. ఈ జెండా పండుగలో మండల కేంద్రంలోని విద్యార్థినీ విద్యార్థులు పా ల్గొని వీధుల గుండా తిరుగుతూ దేశభక్తి గితాలను ఆలపిస్తూ , నినాదాలు చేస్తూ, గ్రామ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కొల్చా రం మండల గ్రామ ప్రజలు అధికారులు అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఆగస్టు 15( నినాదం):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో 36 లక్షల రూపాయలతో చేపట్టే రోడ్డు నిర్మాణ పనులను శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం లో అభివృద్ధి పనులలో పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తొగుట ఆగస్టు 15( నినాదం ): సిద్దిపేట జిల్లా తొగుట మండల్‌లో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లన్నసాగర్ ప్రాజెక్టు వద్ద జాతీయ జెండాను ఘనంగా ఎగుర వేశారు. ప్రాజెక్టు వద్ద అధికారికంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చి, జాతీయ జెండాను ఆవిష్కరించడం ఇదే తొలిసారి కావడం ఈ వేడుకల ప్రత్యేకత.ఈ చారిత్రాత్మక ఘట్టంలో ఇరిగేషన్ శాఖ డీఈఈ వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. దేశ నిర్మాణంలో, వ్యవసాయ రంగాభివృద్ధిలో నీటిపారుదల శాఖ ఇంజనీర్ల పాత్రను, మల్లన్నసాగర్ ప్రాజెక్టు ప్రాముఖ్యతను ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు. ఈ వేడుకల్లో ఏఈఈలు ( ఏ ఈ ఈ ఎస్ ) నిఖిల్, అర్పిత, తొగుట మండల ఇరిగేషన్ శాఖ సిబ్బంది మరియు మల్లన్నసాగర్ పంప్ హౌస్ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చరిత్రలో తొలిసారిగా తమ విధులు నిర్వర్తించే ప్రాజెక్టు వద్ద జాతీయ పండుగను జరుపుకోవడం పట్ల సిబ్బంది మరియు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం జాతీయ గీతాలా పనతో పాటు, అందరూ మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసు కున్నారు.

# కొండకల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల ఆగస్టు 15 (నినాదం):-** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో కొండకల్ గ్రామ 6వ వార్డు సభ్యులు గుత్తి నాగమణి ఆనంద్ నగదు బహుమతులతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.7 వేల బహుమతి, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా గుత్తి నాగమణి ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని అన్నారు. తాను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శిష్యరికంలో పనిచేస్తున్నానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ గ్రామం, పాఠశాల, తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. అలాగే 9వ వార్డు సభ్యురాలు జ్యోత్స్న గణేష్ విద్యార్థులను ప్రోత్సహించేలా కీలక ప్రకటన చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సర్పంచ్ శేఖర్, ఉపసర్పంచ్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచే వారికి బహుమతులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామ ప్రజాప్రతినిధులు ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళా, సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కొండకల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

## చేవెళ్ళ లో రెపరెపలాడిన

# మూడు రంగుల జెండా

చేవెళ్ల, (నినాదం ): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు వివిధ భవనాలలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించాలి. అనంతరం జాతీ య గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తితో ప్రతి ఒకరి బాధ్యత.శాసనసభ్యులు కాలె యా దయ్య, ఆర్డీఓ పార్థసారథి, ఏసిపి కిషన్,ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి,మున్సిపల్ చైర్ పర్సన్ సమత దేవర వెంకటరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం సంగం చైర్మన్, దేవర వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్,.. అధికారులు, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మహాదేవపురం డివిజన్‌లో సిఎంసి నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

### - కొలను హనుమంత రెడ్డి.



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ ఆర్ కె టౌన్ షిప్, శిల్పా ఫైన్ వ్యాలీ కాలనీలలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుంచి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి.ఈ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మహదేవ్‌పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ళ సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర సంయుక్త కన్వీనర్ సమీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేటి శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాధరి సోమయ్య మరణం ముమ్మాటికీ అసహజ మరణమే

### -డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి




**జవహర్ నగర్, ఆగస్టు 15 ( నినాదం):** గాదరి సోమయ్య మరణం ముమ్మాటికి అసహజ మరణమేనని డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి పేర్కొన్నారు. జవహర్ నగర్ కు గత ముప్పై సంవత్సరాల క్రితం గాధరి సోమయ్య పొట్టకూటి కోసం మేడ్చల్ జిల్లా,జవహర్ నగర్,గబ్బిలాల పేట, ఈస్ట్ నందమూరి నగర్ కు వలస వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నాడని జీవనోపాధి కోసం పదిహేను సంవత్సరాలుగా కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికునిగా పనిచేసేవాడు.రాంకి కంపెని యజమాన్యం నాలుగు మండలాల చెత్తను సేకరించి జవాహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో డంపు చేయాలని, ఐదు సంవత్సరాల వరకే ఒప్పందాన్ని కుదుర్చుకుంది,కానీ గత ఇరవై ఐదు సంవత్సరాలనుండి హైదరాబాద్ నగరంలో ఉన్న చెత్తానంత జవహర్ నగర్ కు తరలించి డంపు చేస్తున్నారు.నాలుగు వందల ఎకరాల విస్తీర్ణంలో వంద శాతం పూర్తిగా చెత్తతో నిండిపోయిందని, ప్రపంచంలో నాలుగో ప్రాంతంగా జవాహర్ నగర్ రాంకి డంపింగ్ యార్డ్ ఉందని, ప్రపంచ మేధావులు, సైటిస్టులు,పర్యావరణ వేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇరవై ఐదు సంవత్సరాలు గడిచిపోతున్న డంపింగ్ యార్డ్ ను తీసివేయడం లేదని,వచ్చే దుర్వాసన వల్ల అనేక రోగాలు గర్భ శ్రవలు,లన్స్,ఊపిరితిత్తులు,క్యాన్సర్,చర్మ వ్యాధులు,గుండె జబ్బులు,బ్రెన్ స్ట్రోక్,పసిపిల్లలు అంగవైకల్యంతో పుట్టడం అనేక అనారోగ్య సమస్యలతో నిత్యం మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.పరిసర ప్రాంతాల ప్రజలు డంపింగ్ యార్డ్ నుండి వచ్చే విషవాయువులను పీల్చుకోవ డంతో ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయి. ఇందులో భాగంగానే గాధరి సోమయ్య మరణంకూడా అసహజ మరణమని స్థానిక ప్రజలు వెల్లడించారు.

## జబ్బర్ లాల్ ఆత్మహత్య కేసులో ముగ్గురు నిందితుల రిమాండ్



**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):**
కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన జబ్బర్ లాల్ ఆత్మహత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివాహేతర సంబంధం మరియు తీవ్రమైన మానసిక వేధింపుల కారణంగానే బాధితుడు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మృతుడి భార్య సంగీత, నితిన్ మరియు జ్యోతిలపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని, కోర్టు వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించిందని ఇన్‌స్పెక్టర్ సైది రెడ్డి తెలిపారు. కుటుంబ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, ఆత్మహత్యలకు ప్రేరేపిస్తే కఠిన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు.

## అమీన్‌పూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అమీన్‌పూర్, ఆగస్టు 15 (నినాదం ):**
దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా మరియు దేశభక్తి భావనలతో నిండిన వాతావరణంలో జరిగాయి. ఇందులో భాగంగా అమీన్‌పూర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీరంగూడ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వివిధ కాలనీల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం ఎంతోమంది మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం ఈ స్వాతంత్ర్య వేడుకలను ఇంత ఘనంగా జరుపుకోగలుగుతున్నామని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. దేశభక్తిని పెంపొందించుకుంటూ సమాజ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (నినాదం)** : కూకట్ పల్లి నియోజకవర్గంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక మైత్రీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు జాతీయ జెండాకు వందనం సమర్పించి, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా మైత్రీనగర్‌కు చెందిన ప్రియదర్శిని తన జన్మదినాన్ని పురస్కరించుకుని, తన భర్త దివంగత కిరణ్ కుమార్ జ్ఞాపకార్థం చిన్నారులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, కిట్లను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు అందజేశారు.



# ఎఫ్సీడీఏ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (నినాదం) :** ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్సీడీఏ) కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్సీడీఏ కమిషనర్ శశాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిం చాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, అంకితభావం, బాధ్యతాయుతమైన సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్ అని, దీనిని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో ఎఫ్సీడీఏ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి సమన్వయంతో, కర్తవ్యనిష్ఠతో పనిచేస్తే ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక నగరంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్సీడీఏ అదనపు కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలలో పాల్గొన్న వివేక విద్యా భారతి హైస్కూల్ విద్యార్థులు




**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):**
రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్, కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆమనగల్లు పట్టణానికి చెందిన వివేక విద్యా భారతి హై స్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు కలెక్టర్ నారాయణ రెడ్డి గార్ల చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.. కవాతు నిర్వహించిన విద్యార్థులను డి ఈ ఓ వెంకటేశ్వర్లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి రూ.4 లక్షల విరాళం అందజేత



**కూకట్ పల్లి, ఆగస్టు 15 (నినాదం) :**
కూకట్‌పల్లి పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్‌లో నూతనంగా పునర్నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. శనివారం రోజున రామలింగా రెడ్డి, నిర్మల దంపతులు రూ.4 లక్షల విరాళం చెక్కును దేవాలయ చైర్మన్ కె. పాండు గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దాతలను ఘనంగా అభినందించారు. దైవ కార్యాలకు, దేవాలయాలకు సమర్పించే ప్రతి కైంకర్యం తరతరాలకు పుణ్యఫలాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. దేవాలయాలు బాగుంటే ఊర్లు బాగుంటాయి, ఊరు బాగుంటే ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కృష్ణంరాజు, అశోక్, ఉమాకాంత్, సుబ్బు, రాము, స్వప్న శారద కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్, బీరంగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**అమీన్ పూర్, ఆగస్ట్ 15,(నినాదం):**
అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులను స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ సమైక్యతను చాటారు.

## షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా షాపూర్ నగర్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు పూర్తయ్యాయి. రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన దేశంలో నేడు ఉపాధి, కార్మికుల హక్కులు, విద్య, వైద్యం క్రమంగా ప్రజలకు దూరం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక అసమానతలు తీవ్రంగా ముందుకొస్తున్నాయనీ దేశ సంపద కొద్దిమంది బడా కార్పొరేట్, పెట్టుబడిదారుల చేతుల్లోకి పోగవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య కుల, మత, ప్రాంతీయ విభజనలు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కాదని ప్రతి పౌరుడికి సమాన హక్కులు విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రత లాంటివి కల్పించాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటి నేడు 80వ స్వాతంత్ర్య దినోత్సవంలోకి అడుగు పెడుతున్నాం, అయినా ప్రజలందరికీ పైన పేర్కొన్నవేవీ కూడా అందుబాటులోకి రాలేదు ఈ సందర్భంగా మరో కర్తవ్యానికి పునరంకితం కావాలి.బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి,ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా సాగిన స్వతంత్ర పోరాటంలో కుల, మత, భాష ప్రాంతీయ భేదాలకు అతీతంగా, ఐక్యంగా దేశంలో ప్రజలందరూ పాల్గొన్నారు.వేలాది మంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించడం జరిగిందని, ప్రజలు కోరుకున్నట్టుగా ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి,వ్యవసాయం,కార్మిక హక్కులు మెరుగు పడకపోగా ఉన్న హక్కులను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిమంది సంపద వేగంగా పెరుగుతుంటే ఇంకొక వైపు మెజారిటీ ప్రజలు అధికధరలు, అప్పులు, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో పరిస్థితి మరి దిగజారుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయ రంగం, చిన్న, సూక్ష్మ పరిశ్రమలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని వాపోయారు. కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేయడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనని, అధికారాన్ని ప్రశ్నించడం దేశ వ్యతిరేకత కాదు,అది ప్రజాస్వామ్య హక్కు గా తెలిపారు.బ్రిటిష్ పాలనను అంతం చేయడానికి ఒక తరం తన జీవితాలను త్యాగం చేసిందనీ ఆ పోరాటం లక్ష్యం కేవలం విదేశీ పాలనను వెళ్లగొట్టడం కాదు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థిక న్యాయం కల్పించే విధంగా ప్రభుత్వాలు చూడాలి కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటినా నేటి పరిస్థితులు చూస్తే రైతు అప్పుల్లో కూరుకుపోయి, కార్మికుడికి తగిన వేతనం దక్కక, చదువుకున్న యువతకు ఉద్యోగం రాక, చదువుకునే విద్యార్థికి పరీక్షా వ్యవస్థపై నమ్మకం పోయి సామాన్యుడు ధరల భారంతో సతమత మౌతుంటే స్వాతంత్ర్య ఫలాలు అందరికీ చేరాయని పాలకుల ఊక దంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్లో చీలికలు తీసుకొచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారని అలాంటి వారికి దూరంగా ఉండి దేశ సమైక్యత, సమగ్రతలను దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం, కరుణాకర్, పార్టీ నాయకులు మధు, కృష్ణ, శ్రీనివాస్, ఎల్లయ్య, కనకయ్య, శ్రీశైలం, భాష, దుర్గా నాయక్, ఆంజనేయులు, ఖలీల్, ఖాజా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట కోట్లు వెనకేసుకుంటున్నరు

**-హకీంపేట్ లగచర్ల రైతులకు న్యాయం చేయండి**
**-అవినీతిని ప్రశ్నిస్తే అరుపులెందుకు?**
**-పట్నంనరేందర్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదు**
**-కాంగ్రెస్ నాయకులు సంస్కారం నేర్చుకోండి**
**-బిఆర్ ఎస్ నాయకులు**



**కొడంగల్, ఆగష్టు,15(నినాదం):** గత రెండేళ్ల క్రితం వరకు ఆర్థికంగా నిలదొక్కుకోలేని వ్యక్తి కి మూడేళ్ల లో వేల కోట్ల సంపాదన ఎక్కడనుండి వచ్చిందో లెక్క చూపాలని బిఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. హకీంపేట్ లగచర్ల లో జరుగుతున్న అభివృద్ధి పనులకు భూములు కోల్పోయిన రైతుల తో కలిసి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మీడియా సాక్షిగా నమస్తే తెలంగాణ పత్రిక తో చెప్పులు తూడ్చుకోవడం, నరేందర్ రెడ్డి, కేటీఆర్ల పై దుర్భాలషాడిన కాంగ్రెస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు. అవినీతిని ప్రశ్నిస్తే అరుపులు పెడబొబ్బలు పెట్టడం సరికాదని, నిజనిర్ధరణ చేసి నిజాలను తేల్చి చెప్పాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదని, తీరు మార్చుకోవాలని హితువు పలికారు. గతంలో బిఆర్ ఎస్ పార్టీ హయాంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించామని, తమ హయాంలో జరిగిన అభివృద్ధి నేటికీ ప్రజల కండ్లకు కనిపిస్తుందన్నారు. ఇది మరిచిన కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి చేస్తుంటే బిఆర్ ఎస్ పార్టీ అడ్డుకుంటుందనడం సిగ్గుచేటన్నారు. కొడంగల్ బిడ్డలు అభివృద్ధి ని ఆశిస్తున్నారనీ, అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేశారని, మూడేళ్ళ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగడం లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే, ప్రాంతాభిమానం ఉంటే, ప్రాంత అభివృద్ధి ని కోరుకుంటే పనులను కొనసాగించాలని,సూచించారు. గతంలో పట్నంనరేందర్ రెడ్డి హయాంలో జరిగిన రోడ్ల ను తవ్వి,కమిషన్ లకోసమే రోడ్డు వెడల్పు లు కొనసాగిస్తున్నారనీ, అంతకు మించి అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. పట్నంనరేందర్ రెడ్డి ఒకసారి ఎమ్మెల్సీ, మరోసారి ఎమ్మెల్యే గా ప్రజలకు సేవలందించారనీ, పట్నంనరేందర్ రెడ్డి కుటుంబం దశాబ్దాలుగా రాజకీయ రంగంలో తనదైన ముద్ర తో ప్రజల మన్ననలు పొందిన కుటుంబమని, అలాంటి కుటుంబం పై నిన్నమొన్న చిన్న చితక పదవులు పొందిన కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచిపోయి నరేందర్ రెడ్డిని, కేసీఆర్ కుటుంబాన్ని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నరేష్ గౌడ్, మడిగె శ్రీనివాస్, లగచర్ల సురేష్, మాసాని వెంకటయ్య, కోట్లయాదగిరి, మహేందర్ రెడ్డి, శేరినారాయణ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి

**మల్కాజిగిరి, ఆగష్టు 15 (నినాదం):** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ పాల్గొని జాతీయజండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాలనీ సెక్రటరీ అఖిల్, పరమేష్, కనకయ్య, ప్రవీణ్, దామోదర్, తిరుమలరావు, శ్రీనివాస్, లోహిత్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అకాడమీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (నినాదం):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ సుదర్శన పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రొబేషనరీ డీఎస్పీలు, ట్రైనీ ఎక్సైజ్ సబ్ఇన్‌స్పెక్టర్లు, సివిల్ సబ్ఇనస్పెక్టర్లు పాల్గొన్న క్రమశిక్షణతో కూడిన కవాతు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చేతన, ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆమె పోలీస్ అధికారులకు, శిక్షణలో ఉన్న ట్రైనీ అధికారులకు, అకాడమీ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ చేతన, ఐపీఎస్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. విధి నిర్వహణలో చట్టం పట్ల గౌరవం, బాధితుల పట్ల ఎంపతి, ప్రజల పట్ల బాధ్యత కలిగి పనిచేయాలని పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా సాంకేతికతతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ చేతన, ఐపీఎస్ పరేడ్ కమాండర్ అబ్దుల్ నహీర్తో కలిసి శిక్షణ పొందుతున్న అధికారుల 10 కంటింజెంట్లను పరిశీలించారు. అనంతరం ట్రైనీ అధికారుల గంభీరమైన కవాతును వీక్షించారు. క్రమశిక్షణ, సమన్వయం, అంకితభావంతో ట్రైనీ అధికారులు నిర్వహించిన పరేడ్ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, కవిత, కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు, ఇండోర్ మరియు ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, అకాడమీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, ఆదూరి శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## శివకుమార్ మరణం బాధాకరం

### -నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 15 (నినాదం):-** గంటల శివకుమార్ హఠాత్ మరణం బాధాకరమని మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.చేవెళ్ల నియోజకవర్గం,షాబాద్ మండలం పరిధిలోని లక్ష్మారావుగూడ గ్రామానికి చెందిన గంటల శివ కుమార్ శుక్రవారం హఠాత్ మరణం చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి శనివారం ఉదయం వాళ్ళ నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి ,కుటుంబానికి పరామర్శించి, ప్రగడ సానుభూతి తేలిపారు. తనవంతు 10,000/-ఆర్థిక సాయం అందచేశారు.

## మహిళా శక్తి నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహారాజా గార్డెన్స్‌లో డీఎంఎస్ మహిళా శక్తి, ఫ్రీడమ్ మెగా సేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

### -వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, ఆగష్టు 15 (నినాదం):**
80 వ స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని పలు కాలనీ లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొని వినాయక్ నగర్ చౌరస్తా, లల్వాని నగర్, కాకతీయ నగర్, చైనా బజార్, జే కే కాలనీ, వినోభా నగర్, శివ నగర్ ఫేస్ 1,శివ నగర్ ఫేస్ 2, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, జెండాకు వందనం చేసి, స్థానిక ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, యువత దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు స్పూర్తితో ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి

### -కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్



**మల్కాజిగిరి, ఆగష్టు 15( నినాదం):**
దేశం కోసం ప్రాంతాగం చేసిన మహనీయుల స్పూర్తితో ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలాలి డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులతో కలిసి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేసిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):**
80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ ప్రధాన చౌరస్తాలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు, పార్టీ స్థానిక నేతలు, స్థానికులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహదేవపురంలో నెలకొన్న రెవెన్యూ సమస్య గురించి స్థానికులకు భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితా నుండి సర్వే నంబర్లు తీసివేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# యువ నాయకుడి చేయుత అభినందనీయం



**చేవెళ్ళ ఆగస్టు 15(నినాదం):-**
యువ నాయకుడు మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సొంత నిధులు 20 లక్షల రూపాయలతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం కు భూమి పూజ చేసి ఉదారత చాటుకున్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని చల్లగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణంకు గిఫ్ట్ ఏ స్మైల్, ద్వారా మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి 20 లక్షల సొంత నిధులతో,. నూతన పాఠశాల భవన నిర్మాణంకు భూమి పూజ చేశారు... ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను మనోపితం చేసేందుకు ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా, తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను నిర్మిస్తున్నామని అన్నారు.. ఈ భవనమును అతి త్వర లోనే నిర్మాణం పూర్తిచేసి పేద విద్యార్థు లకు చదువుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు.. ప్రభుత్వ పాఠశాల లో గాని, గ్రామాలలో గాని ఇలాంటి సమస్యలైన తనకు తీసుకురా వాలని, సమస్యలను పరిష్కరించి ప్రజలకు సేవ చేయడంలో తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు.. మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సొంత నిధులతో, ప్రభుత్వ స్కూల్ భవనంలో నిర్మించడం అభినందనీయమని, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, బీఆర్ఎస్ నేతలు కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, అశోక్, గోవర్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణు వర్ధన రెడ్డి, వార్డు సభ్యులు రమేష్, నవీన్, సరిత, జ్యోతి, వీణ, పులందేర్ రెడ్డి, రాజేష్, ప్రవీణ్, రాజేందర్,రవి, మహేందర్ రెడ్డి, వెంకటమ్మ గ్రామస్తులు చెంద్రయ్య, రా మయ్య, అంబేద్కర్ విగ్రహా స్థాపన కమి టీ అధ్యక్షులు చొక్కంపేట ఆంజనే యులు, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు యాదగిరి, రాజు, శేఖర్, నర్సింలు, శ్రీనివాస్, అంజయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్, ఆగస్టు 15( నినాదం):**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ స్పూర్తితో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల, మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ దేశాభివృద్ధికి తమవంతు తోడ్పాటునందించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు






**కుత్బుల్లాపూర్, ఆగష్టు 15 (నినాదం):**
సుభాష్ నగర్ డివిజన్లోని ఎస్ ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యానికేతన్ అపురూప కాలనీ లోని టివిఆర్ మాడల్ హైస్కూల్లో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు "సత్యవాణి విద్యానికేతన్ స్కూల్ కి ముఖ్య అతిథిగా సత్య నారాయన్ శాస్త్రి ఐఐటి ఫ్యాకల్టీ హాజరుకాగా, పివిఆర్ మోడల్ హై స్కూల్ నకు సముద్రాల వేణుగోపాల చారి మాజీ మంత్రి, పి.విద్యాలంకార్ హై కోర్ట్ అడ్వకేట్ బార్ కౌన్సిల్ సభ్యులు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసి అకాడమిక్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డులు, ప్రతి విద్యార్థికి 2000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులకు శ్రద్దాసక్తులు పెంపొందించే విధంగా వ్యక్తిగత విలువలు దేశభక్తి అలవర్చుకునే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో, శ్రద్ధతో చదివి భారతదేశ పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. తల్లిదండ్రుల పట్ల తాత అమ్మమ్మ నాన్నమ్మలు (గ్రాండ్ పేరెంట్స్) పట్ల, ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని తెలిపారు. ప్రస్తుత సోషల్ మీడియా హానికరంగా ఉందని, జాగ్రత్తగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మా శ్రేయోభిలాషి సురేష్ కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. టి వి ఆర్ గ్రూప్ స్కూల్స్ చైర్మన్ కోటిరెడ్డి, కరెస్పాండెంట్ అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ సూర రవిచెంద్రా రెడ్డి, దీప్తి రెడ్డి లు "80 వ స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు.